తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
24 సెప్టెంబర్ 2025
Follow :



- ఎకరాకు 1500 గజాల స్థలం, ఉద్యోగం కోరిన రైతులు
- మూడు తరాలుగా సాగు చేసిన భూములు
- ప్రభుత్వం జీవో ప్రకారం అసైన్డ్ ల్యాండ్
- హెచ్ఎండీఏ లేఅవుట్‌లో భాగంగా భూసేకరణ

# భూమి కోల్పోతే జీవనాధారం గల్లంతు

**మొయినాబాద్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):**
మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్దమంగళారం గ్రామస్తులు తమ భూములను ప్రభుత్వం ప్రజా అవసరాల కోసం సేకరిస్తున్న నేపథ్యంలో న్యాయమైన పరిహారం కోరుతూ మంగళవారం మండల తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. 1966లో జీఓ నెంబర్ 1406 ప్రకారం సర్వే నెంబర్ 218లోని భూములను 4వ తరగతి ఉద్యోగులైన చప్రాసీలకు అసైన్డ్ చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అప్పటి నుంచి మూడు తరాలుగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని వారు వివరించారు. ఇటీవల ప్రభుత్వం ఈ భూములను హెచ్ఎండీఏ లేఅవుట్ కోసం సేకరిస్తున్నట్లు అధికారులు గ్రామంలో సమావేశం నిర్వహించి తెలిపారని, ఎకరాకు కేవలం 800 గజాల స్థలం పరిహారంగా ఇస్తామని చెప్పారని గ్రామస్తులు పేర్కొన్నారు. ఇది తమ జీవనాధారాన్ని దెబ్బతీస్తుందని, కనీసం ఎకరాకు 1500 గజాల స్థలంతో పాటు అర్హత ఉన్నవారికి ఉద్యోగం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని వారు కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వెంకటేష్ గౌడ్, రవీందర్ గౌడ్, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, గౌతమ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ

**డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి**



**హైదరాబాద్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగను పురస్కరించుకుని, జిహెచ్ఎంసీ పరిధిలో సర్కిల్‌వారీగా బతుకమ్మ పోటీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ సందర్భంలో సికింద్రాబాద్ సర్కిల్ బతుకమ్మ కార్యక్రమం నేడు సాయంత్రం సీతాఫల్‌మండి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడనున్నట్టు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి.. సికింద్రాబాద్ సర్కిల్ డిపిఓ శ్రీనాథ్‌కు సూచించారు.

బతుకమ్మ పండుగకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, సదస్సు ప్రాంగణంలో తాగునీరు, విద్యుత్, భద్రత, వైద్య సదుపాయాలు వంటి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులకు ఆదేశించారు. అలాగే మహిళలు, యువతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో ప్రతి ఒక్కరూ పాల్గొని ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. డిప్యూటీ మేయర్ ప్రభుత్వం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించేందుకు అన్నిరకాల సహకారం అందిస్తున్నదని తెలిపారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మివేంకటేశ్వర స్వామి వారి దసరా బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. మంగళవారం దేవాలయంలో వేంకటేశ్వర స్వామికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## నీట్‌లో సత్తా చాటిన నిరుపేద విద్యార్థి

**ప్రతిభకు పేదరికం అడ్డురాదని నిరూపించిన బి.అజయ్ కుమార్**



తలకొండపల్లి సెప్టెంబర్ 23(జనంసాక్షి):
దేశవ్యాప్తంగా వైద్య కళాశాలలో ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాల్లో నిరుపేద విద్యార్థి తన ప్రతిభ కనబరిచాడు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం అంతారం గ్రామానికి చెందిన బోరిగ తిరుపతయ్య,బాలేశ్వరమ్మ,ల కుమారుడు అజయ్ కుమార్ నీట్ పరీక్షలో 465 మార్కులు సాధించగా,ఎస్సీ క్యాటగిరిలో 97978 వ ర్యాంకు సాధించారు.హైదరాబాదులోని ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీటును సాధించాడు,పేదరికం,ఆర్థిక కారణాలు విజయానికి అడ్డంకి కాదని నిరూపించాడు.ఓ మారుమూల గ్రామం నుంచి నీట్‌లో ర్యాంకు సాధించడం పట్ల గ్రామస్తులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చీఫ్ విప్ మహేందర్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు

- సురేందర్ ముదిరాజ్, భీమిడి జైపాల్‌రెడ్డి సత్కారం
- షాలువా, పూలబొక్కలతో మర్యాదపూర్వక గౌరవం
- సునీతా మహేందర్‌రెడ్డిని కలిసిన నాయకులు

శామీర్‌పేట్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):



రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి జన్మదిన సందర్భంగా బంజారాహిల్స్‌లోని వారి నివాసానికి చేరుకున్న రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ అధికార ప్రతినిధి గరిసెల సురేందర్ ముదిరాజ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ మెంబర్, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్‌రెడ్డి ఇద్దరూ పట్నం మహేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. పూలబొక్కలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మల్కాజిగిరి పార్లమెంటు కాంగ్రెస్ ఇంచార్జీ పట్నం సునీతా మహేందర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసినట్లు సమాచారం. ఈ సందర్భంగా నాయకులు ప్రభుత్వ చీఫ్ విప్‌కు భవిష్యత్‌లో మరింత ప్రాచుర్యం, ఆరోగ్య సుఖాలు కలగాలని ఆశీస్సులు అందజేశారు.

## సొంతింటి జాగాల కోసం కదిలిన మహిళా జర్నలిస్టులు

**16వ రోజుకు చేరుకున్న జేఎన్‌జే సభ్యుల రిలే నిరాహార దీక్షలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 24 (జనం సాక్షి):**
నిజాంపేట్ జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ కాలనీలో రిలే నిరాహార దీక్షలు 16వ రోజుకు చేరుకున్నాయి. 20 ఏళ్ల సొంతింటి కల సాకారం కోసం మహిళా జర్నలిస్టులు కదిలారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గత రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. తొలి రోజు సీనియర్ మహిళా జర్నలిస్టులు మంజుల, భవానీ రిలే నిరాహార దీక్షలు చేయగా, ఆదివారం రోజు నిర్మలా రెడ్డి, భవానీ దీక్ష కొనసాగించారు. పలువురు మహిళా జర్నలిస్టులు, జేఎన్‌జే హౌజింగ్ సొసైటీ సభ్యులు నిజాంపేట్‌కు తరలివచ్చి నిరాహార దీక్షలకు సంఘీభావం తెలిపారు. స్వయంగా దీక్షలో కూర్చున్నారు.

**20ఏళ్ల సుదీర్ఘ కల సాకారం కోసం...**
20 ఏళ్ల సుదీర్ఘ సొంతింటి కల సాకారం కోసం జేఎన్‌జే సభ్యులు కదిలారు. సీఎం సార్ మీరే దిక్కంటూ సెప్టెంబర్ 9న రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఆ రోజు నుంచి ప్రతి రోజూ పలువురు జర్నలిస్టులు నిజాంపేట్‌లో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నారు. మహిళా జర్నలిస్టులు బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. కాలనీలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నారు.



**సీఎం సార్ మీరే దిక్కు**
30 ఏళ్ల జర్నలిజం కేరీర్‌లో తాము సంపాదించింది ఏం లేదని, జీవిత చరమాంకంలో తమకు ఆధారంగా నిలుస్తుందనుకున్న ఇంటి జాగాలపై సుప్రీం తీర్పు నిరాశకలిగించిందని నిర్మల, భవానీ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే పేట్ బషీరాబాద్ స్థలం మెమో ఇచ్చి గొప్ప మనసు చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే భారమని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేని జర్నలిస్టుల జీవితాలు బయటి ప్రపంచం అనుకున్న స్థాయిలో ఉండవన్నారు. పీఎఫ్‌లు, ఇంక్రిమెంట్లు తక్కువేనన్నారు. నిజాంపేట్, పేట్ బషీరాబాద్ సైట్లలో ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రభుత్వం అనుమతించాలని జర్నలిస్టులు వేడుకుంటున్నారు.

# తహసీల్దార్ ను సన్మానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు



**కేశంపేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** మండల నూతన తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన టి. రాజేందర్ రెడ్డి ని మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. తహసిల్దార్ ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు యండి అమేర్ , కాంగ్రెస్ నాయకులు జంగయ్య, అజహర్, రమేష్, రాఘవేందర్ పాల్గొన్నారు.

# నేడు శ్రీ వైష్ణవి దుర్గాదేవి అమ్మవారి ముఖద్వారం ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా హాజరుకానున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద , కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని సీసాల బస్తి లో వెలసిన శ్రీ వైష్ణవి దుర్గాదేవి అమ్మవారి ముఖద్వారం (కమాన్) నేడు ప్రధాన అర్చకులు శ్రీ శ్రీకాంతా చార్యులు చేతుల మీదుగా ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ వివేకానంద , డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ విచ్చేయున్నట్లు పేర్కొన్నారు. ఉదయము 10 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి అమ్మవారి భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదలను స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరం



**మహేశ్వరం,సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో జిల్లా ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు బీపీ,షుగర్,దీర్ఘకాలిక రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి బోనగిరి శ్రీనివాస్,కమిషనర్ వాణి, ఆయుష్ శాఖ అధికారి రవి నాయక్, డాక్టర్లు జయశ్రీ,ఉమారాణి,జయ ప్రకాష్,శశికళ, సూర్య నాయక్ పాల్గొన్నారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహించిన డాబర్ ఇండియా

**ఖైరతాబాద్, 23 సెప్టెంబర్ (జనంసాక్షి) :** జాతీయ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తో సహా భారత దేశం అంతటా 153 ఉచిత ఆరోగ్య శిబిరాలను విజయవంతంగా నిర్వహించినట్లు డాబర్ ఇండియా లిమిటెడ్ హెల్త్‌కేర్ ఓటీసీ ఆయుర్వేద మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ అజయ్ సింగ్ పరిహార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఆయుర్వేద వైద్యులు, సంస్థల సహకారంతో వేలాది మందికి ఉచిత కన్సల్టేషన్స్, ఆరోగ్య పరీక్షలను అందించినట్లు పేర్కొన్నారు. సైన్స్ ఆధారిత ఆయుర్వేదంలో అగ్రగామి అయిన డాబర్ సమగ్ర ఆరోగ్యానికి తన నిబద్ధతను నొక్కి చెప్పిం దన్నారు. ఆయుర్వేదాన్ని ప్రోత్సహించడంలో డాబర్‌కు సుదీర్ఘ చరిత్ర ఉందన్నారు.

# ప్రత్యేక ఆఫర్లతో హెచ్ అండ్ ఎం ఫెస్టివల్ కలెక్షన్

- హెచ్ అండ్ ఎం కాన్సెప్ట్ డిజైనర్ ఎలియానా మస్గలోస్

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** దీపావళిని పురస్కరించుకొని పురుషులు, మహిళ లు, పిల్లల కోసం హెచ్ అండ్ ఎం ప్రత్యేక ఫెస్టివ్ కలెక్షన్ ఆఫర్లలు ప్రవేశపెట్టినట్లు హెచ్ అండ్ ఎం కాన్సెప్ట్ డిజైనర్ ఎలియానా మస్గలోస్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఈ ప్రత్యేక క్యాప్సూల్ లో స్టైలిష్‌గా, ధైర్యంగా, జోష్‌తో కనిపించే మహి ళల దుస్తులు ప్రధానంగా ఉంటాయన్నారు. మొదటి విడత ఈనెల 25వ తేదీ నుంచి హెచ్ అండ్ ఎం స్టోర్లలో, హెచ్ఎం డాట్ కామ్, మింత్రాలో అందుబా టులోకి వస్తున్నాయని అన్నారు. ఈ కలెక్షన్ సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్, కొండాపూర్‌లోని శరత్ సిటీ క్యాపిటల్ మాల్, ఖైరతాబాద్‌లోని ఎర్ర మంజిల్ మాల్‌లో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రెండో విడత అక్టోబర్ 9వ తేదీన ఉంటుందన్నారు. తమ కస్టమర్లు స్టైల్‌తో, ఆత్మ విశ్వాసంతో, ఆధునికంగా, అద్భుతంగా కనిపించేలా చూడటం లక్ష్యమని అన్నారు. మహిళల దుస్తులు ఆధునికంగా, ఆకర్షణీయంగా ఉంటాయని అన్నారు. పండుగ వాతావరణానికి సరిపోయేలా ఈ కలెక్షన్‌లో గ్లామర్‌తో టైలర్డ్ పీస్‌లు, ఫిట్టెడ్ సెపరేట్స్, ఫ్లూయిడ్ ఈవెనింగ్ వేర్‌లు ఉన్నాయన్నారు. క్రాప్, షోల్డర్ ఫార్మ్-ఫిట్టింగ్ టాప్స్, బాడీసూట్‌లు ఎంతగానో ఆకట్టుకుంటాయని అన్నారు. శరీర ఆకృతిని అందంగా చూపించే డ్రేప్ షేప్‌లు, సారీ ప్రేరణతో రూపొందించిన స్కర్ట్‌లు, ఫ్రింజ్ డ్రెస్‌లు, ఫ్లోయింగ్ మాక్సీ డ్రెస్‌లు కూడా ఉన్నాయన్నారు. పండుగల ప్రేరణతో హెచ్ అండ్ ఎం హోమ్ కురేటెడ్ ప్రొడక్ట్స్ ను కూడా పరిచయం చేస్తున్నామన్నారు. ఇందు లో ఎంబ్రాయిడరీ మోటిఫ్‌లు, యాంటిక్ గోల్డ్, ఫ్లోరల్ ప్యాటర్న్‌లు ఉన్నాయని తెలిపారు.

# సమయానికి వైద్యం అందక ఆవు మృతి




**మర్పల్లి సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** రోజురోజుకు తగ్గిపోతున్న పశువులు. కొంతమంది పశువుల మీద ఉన్న ప్రేమ ఆప్యాయలతో వాటిని సాకుతున్నారు. వానాకాలంలో పశువులకు వ్యాధులు గురవుతే వైద్యం చేసేందుకు పశుసంవర్ధక శాఖ వైద్యులు అందుబాటులో ఉండడం లేదు. సమయానికి వైద్యం అందక పశువులు మృత్యువాత పడుతున్నాయి. హిందూ సంస్కృతిలో గోవు ఎంతో పవిత్రమైంది. అంతేకాదు గోవులో ప్రతి అణువు ఒక్కో దేవతగా చూసే వారందరికీ దైవ స్వరూపంగా పరిగణిస్తారు. అందుకే గోవును గోమాతగా పూజిస్తారు. గోవు నుంచి పొందే పాలు, పెరుగు, వెన్న వంటి పదార్థాలు ఆరోగ్యకరమైనవి. ఎంతో పవిత్రమైనవి. పోషక విలువలు ఉండేవిగా పరిగణిస్తారు. గోవు పేడ మూత్రం కూడా వ్యవసాయంలో ఎరువుగా ఉపయోగపడుతాయి. అలాంటి గోవుకు మర్పల్లి మండలంలో సకాలంలో వైద్యం అందక ఒక గేద (ఆవు) మృతి చెందింది. మండల కేంద్రానికి చెందిన రైతు ఆకుల తిరుమలయ్య ఆవు సోమవారం అనారోగ్యానికి గురి కావడంతో పశువైద్య అధికారిని సంప్రదించి వైద్యం చేయించారు. సాయంత్రం మళ్లీ వచ్చి చూస్తా అని చెప్పి వెళ్లారు. కానీ సాయంత్రానికి వైద్యుడు రాలేదు దీంతో ఆవు పరిస్థితి విషమించడంతో వైద్యుడు కోసం ఆసుపత్రికి వెళ్తే వైద్యులు అక్కడ లేకపోవడంతో నిరాశతో వెనుతిరిగారు. మంగళవారం ఉదయం పశు వైద్య ఆసుపత్రి వద్దకు వెళ్లిన అప్పటికి వైద్యులు రాకపోవడంతో పశువుల పాక కు వెళ్లి చూడగా ఆవు మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. సరైన సందర్భంలో వైద్యం అందకపోవడంతో ఆవు మృతి చెందిందని రోజుకు రెండు పూటలా 8లీటర్ల పాలు ఇచ్చేదని ఇదే జీవనాధారంగా జీవిస్తున్నానని నా ఉపాధి మీద చాలా ప్రభావం చూపుతోందని తెలిపాడు. సుమారు 80 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని రైతు బోరున విలపించారు. ప్రభుత్వం తనను ఎలాగైనా ఆదుకోవాలన్నాడు. ఇలా ఉండగా మండల కేంద్రంలో ఉన్న పశు వైద్యశాలలో ఒక వైద్యులు లేకపోవడం, ఇది వరకు ఇక్కడ ఏడిఏగా విధులు నిర్వహించిన విజయలక్ష్మిని జిల్లాకు డిప్యూటేషన్ పై వెళ్లడంతో మర్పల్లికి తోర్మామిడి లో వీఎల్ఓ గా విధులు నిర్వహిస్తున్న వైద్యునికి మర్పల్లి పశు వైద్యశాల కు డిప్యూటేషన్ పై నియమించారు. నేను రెండు చోట్ల చూసుకోవడానికి ఇబ్బందిగా ఉందని సిబ్బంది కూడా ఇక్కడ ఎవరూ లేరని పశు వైద్య చాలా భవనం మొత్తం నీటితో కురుస్తుందని ఎప్పుడూ కూలుతుందో తెలియని స్థితిలో భవనం ఉందని నా స్థాయిశక్తుల వైద్యం అందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటున్నానని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పశు వైద్యశాలలో అన్ని వసతులు కల్పించి పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించి పశువులను కాపాడాల్సిందిగా పలువురు రైతులు కోరుతున్నారు.

# ఘట్కేసర్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో దసరా నవరాత్రి దుర్గామాత పూజలు

**ఘట్కేసర్, సెప్టెంబర్, 23 (జనంసాక్షి):** దసరా దేవి నవరాత్రులు పురస్కరించుకొని మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ ఘట్కేసర్ మున్సిపల్ వెంకటేశ్వర స్వామి వారి మందిరంలో గత 15 సంవత్సరాల నుండి ఏర్పాటు చేస్తున్న శ్రీ దుర్గామాత అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.. ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ పట్టణ ప్రజలకు దుర్గామాత నవరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ.. నవరాత్రి అనేది దుర్గాదేవి ఆరాధనకు అంకితం చేయబడిన హిందూ పండుగని. ఇది తొమ్మిది రాత్రులు (నవ అంటే తొమ్మిది, రాత్రి అంటే సంస్కృతంలో రాత్రి) అశ్విని మాసంలో (సాధారణంగా సెప్టెంబర్ లేదా అక్టోబర్) జరుపుకుంటారు. సంవత్సరంలో రెండు ప్రధాన నవరాత్రి వేడుకలు ఉంటాయి - చైత్ర నవరాత్రి, శరద్ నవరాత్రి. ఈ పండుగలో ఉపవాసం, ప్రార్థన, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. ఈ రెండింటిలో అత్యంత విస్తృతంగా జరుపుకునేది దేవి నవరాత్రులు, దీనిని తరచుగా శరద్ నవరాత్రి అని పిలుస్తారు. ఈ పండుగ సందర్భంగా తొమ్మిది రోజులలో ప్రతి రోజు దుర్గాదేవి యొక్క వివిధ రూపాలను పూజిస్తారు. పదవ రోజును దసరా లేదా విజయదశమిగా జరుపుకుంటారు, ఇది చెడుపై మంచి విజయానికి ప్రతీక అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రెడ్డి, సారా మురళి గౌడ్, స్వాములు, సురేష్, విజయ్, నరేష్, రాం బాబు, రమేష్, అనిల్, భక్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# దసరా సెలవుల్లో విద్యాసంస్థలు నడవకుండా చర్యలు తీసుకోవాలి



**చేవెళ్ల, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** దసరా సెలవుల్లో విద్యాసం స్థలు నడవకుండా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సభ్యుడు మాల చందు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం సెలవులు ప్రకటించినా, కొన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు పట్టించు కోవడం లేదని ఆయన విమర్శించారు. విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోకుండా మౌనం పాటిస్తున్నా రని ఆరోపించారు. దసరా సెలవుల్లో విద్యాసంస్థలు నడిపితే వాటి ముందు ప్రత్యక్ష ఆందో ళనలు చేపడతామని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కమిటీ హెచ్చరించారు.

## శ్రీబాల త్రిపుర సుందరి దేవి అవతారంలో దర్శనం



**కొడంగల్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** కొడంగల్ మండలం అంగ డి రాయిచూరు గ్రామములో వీరన్న గుడి దగ్గర శరన్నవరాత్రులు ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నారు.మంగళ వారం అమ్మవారు రెండవ రోజు శ్రీబాల త్రిపుర సుందరి దేవి అవతారంలో ప్రజలకి దర్శనం ఇచ్చారు.గ్రామ ప్రజలు యువకులు మహిళలు అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.అమ్మవారి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారి కృప కటాక్షాలు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండేటట్లు చూడాలని కోరారు.

## ఈనెల 25 న తెలంగాణ సచివాలయం ముట్టడి నిజయప్రదం చేయండి

**హయత్ నగర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ సచివాలయం ఈనెల 25 తేది న ముట్టడి ని జయప్రదం చేయాలనీ సీనియర్ అసిస్టెంట్ సుజాత కు వినతి పత్రం అందజేశారు. ప్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రాలకే కేటాయించాలని, డిమాండ్ చేస్తూ పీఎం శ్రీవిద్యను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించాలని, అదనపు వేతనం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రణాళికలో ప్రకటించిన 18000 వేతనం ఇవ్వాలని, పిఎఫ్ సౌకర్యము కల్పించాలని, రిటైర్మెంట్ జీవో నెంబర్ 8 సవరణ సవరించి పెరిగిన ఎక్స్గ్రేషియాని పెంచి జీవో రిలీజ్ చేయాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ ఉద్యోగులకు గ్రాట్యుటీ చెల్లించాలని, రిటైర్మెంట్ అయిన అంగన్వాడీ ఉద్యోగులకు ఎలాంటి షరతులు లేకుండా ఆసరా పెన్షన్ ఇవ్వాలని, అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, బిఎల్ఓ డ్యూటీ రద్దు చేయాలని, అదనపు పనులు చేయించుకుంటే అదనపు వేతనాలు చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి, దయ్యాల కిషన్ ఎరుపుల నరసింహ, ఆలేటి ఎల్లయ్య, సుకన్య, లత, సరస్వతి, నిర్మల, నీలమణి, పాల్గొన్నారు.



## చర్లపల్లి డివిజన్లో పర్యటించిన జోనల్ కమిషనర్

# ముంపు ప్రాంతానికి శాశ్వత పరిష్కారం

**కాప్రా / నాచారం సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** చర్లపల్లి డివిజన్ పరిధిలోని సా యి నగర్ కృష్ణారెడ్డి నగర్ కాలనీలో మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ పటేల్,అధికారులు,స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కలిసి పర్యటించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చర్లపల్లి డివిజన్‌లోని సాయి నగర్ కాలనీ, కృష్ణారెడ్డి నగర్ కుషాయిగూడ ప్రధాన రహదారి జలమయం కావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఎల్‌బీనగర్ జెడ్‌సీ హేమంత్ పాటిల్ కుషాయిగూడ ప్రధాన రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ నాలుగు రోజులుగా అధికారులతో ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నప్పటికీ సమస్య పూర్తిగా తగ్గకపోవడంతో, శాశ్వత పరిష్కారంగా తిఫర్ నుండి సాయి నగర్ కాలనీ వరకు కొత్త స్ట్రామ్ వాటర్ డ్రైన్ ఏర్పాటు చేస్తే ఇక్కడ ఉన్న కాలనీలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుపోవడంతో స్పందించ జోనల్ కమిషనర్ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి జగన్ నాయక్, ఈ ఈ నాగేందర్, ఏఎంహెచ్వో మధుసూదన్ రావు,డీసీపీ కృష్ణ మోహన్, డి ఈ బాలకృష్ణ, ఏ ఈ అభిషేక్ కాలనీ వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లెక్చరర్స్ కాలనీలో సర్వే నిర్వహించిన సిపిఎం బృందం

**హయత్ నగర్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆధ్వర్యం లో హయత్ నగర్ లోని లెక్చరర్స్ కాలనీ సమస్యలపై సర్వే నిర్వహించగా కొన్ని సమస్యలు వెలుగులోకి వచ్చాయని సిపిఎం సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డి అన్నారు. పుల్లారెడ్డి స్వీట్ హౌస్ నుండి బొమ్మల గుడి రోడ్డు వరకు కాలనీలోని డ్రైనేజ్ పొంగి ఆ నీరు రోడ్డు మధ్యన నిలబడి పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి వాహనదారులకు, పాదాచారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు తెలిపారు. రోడ్డు మధ్యలో బొందలేర్పడి వాహనదారులు కిందపడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు చెప్పారు, కావున తక్షణమే జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ చొరవ తీసుకొని ఆ రోడ్డు నిర్మాణం చేయించాలని వారు తెలియజేశారు. వ్యాయామశాలకు కాంపౌండ్ లేక వ్యాయామం చేసేవారు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాత్రి వేళలో ఆ వ్యాయామశాలలో రోడ్డుపైన పోయేవారు అందులో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారని కొందరు చెప్పారు, వ్యాయామశాకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. రోడ్ నెంబర్ 5లో డ్రైనేజీ పొంగి ఈ వీధి ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇంట్లోకి వెళ్లి బయటికి వెళ్ళితే గుప్పున కంపు వాసన వస్తుందని కావున ఈ డ్రైనేజ్ పొంగిపొర్లకుండా సరైన పద్ధతిలో నిర్మించి ఈ వీధి ప్రజల సమస్యలని పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక కన్వీనర్ బిక్షపతి, జక్కిడి అనిల్ రెడ్డి, ముషం నరహరి, దోనూరు బుచ్చిరెడ్డి, పిసాటి నర్సిరెడ్డి, చిట్యాల జనార్దన్ రెడ్డి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి రెడ్డితో బీఎస్ఆర్ దంపతుల భేటి

- విగ్రహం అందించి సన్మానించిన శ్రీనివాస్ రెడ్డి దంపతులు
- సామాజిక సేవా, అభివృద్ధిపై చర్చ



**తాండూరు సెప్టెంబర్ 23(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు, కోడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతి రెడ్డితో తాండూరు కాంగ్రెస్ నాయకులు, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, ఎండీ బుయ్యని సరళా రెడ్డిలు భేటి అయ్యారు. మంగళ వారం తాండూరులో పర్యటనకు వచ్చిన తిరుపతి రెడ్డిని శ్రీనివాస్ రెడ్డి దంపతులు ఆయన నివాసంలో ఆత్మీయ స్వాగతం పలికారు.శ్రీనివాస్ రెడ్డి, సరళారెడ్డి దంపతులు తిరుపతి రెడ్డికి విగ్రహాన్ని బహుమతిగా అందించారు. శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం తిరుపతి రెడ్డితో శ్రీనివాస్ రెడ్డి దంపతులు భేటి అయ్యారు. ఈ సందర్భంగా స్నేహపూర్వక వాతావరణం లో అభివృద్ధి, సమాజ సేవ, రాజకీయాలపై చర్చించారు. బుయ్యని శ్రీనివాస్ రెడ్డి, సరళా రెడ్డి దంపతులు దేశ రక్షణలో భాగంగా ఆర్బీఓఎల్ నుంచి రక్షణ నిధికి ప్రతినెల రూ. 2లక్షల నిధిని అందజేయడంను తిరుపతి రెడ్డి ప్రత్యేకం గా అభినందించారు. మరోవైపు బుయ్యని నివాసంలో తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి దంపతుల ఆత్మీయ భేటిపై నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## చౌదర్ పల్లిలో రైతు పొలం బడి లింగాకర్షక బుట్టల పంపిణీ



**యాచారం,సెప్టెంబర్23, (జనంసాక్షి):** యాచారం మండల పరిధిలోని చౌదరపల్లి గ్రామంలో కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ వారి కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం, హైదరాబాద్ ఆధ్వర్యంలో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీ బసవన్నప్ప పర్యవేక్షణ లో టమోటో లో రైతు క్షేత్ర పాఠశాల నిర్వహించారు.బసవన్నప్ప మాట్లాడుతూ.. ట్రైకోడర్మా విరిడి, సుడోమోనాస్ వంటి బయో పెస్టిసైడ్ గురించి, ట్రైకోకార్డ్స్ ఉపయోగం గురించి వివరించారు. శ్రీ వెంకట రెడ్డి,ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్ పీ ఎస్ఎస్ అనే మొబైల్ యాప్ గురించి వివరించి, పురుగు, తెగుళ్లను ఎలా గుర్తించాలి అనే విషయాన్ని చూపించారు.ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయ్ శంకర్,పురుగు ఉనికిని గుర్తించి పురుగు ఉధృతి నివారణ కోసం లింగాకర్షక బుట్టల వాడకాన్ని వివరించి, రైతులకు లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి రాధ, గ్రామ రైతులు గ్రామస్తులు తదితరులు కార్యక్రమం పాల్గొన్నారు.

## పీవీఎన్ఆర్ పార్కులో నవరాత్రి : గాజుల సంబరాలు వైభవంగా



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** హైదరాబాద్ పీవీఎన్ఆర్ పార్కులో రేఖ రాజు ఆధ్వర్యంలో నవరాత్రి , గాజుల సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. ముందుగా అమ్మవారిని శోభాయమానంగా అలంకరించారు. అనంతరం 9 యార్డ్స్ జి.లక్ష్మణ్ విచ్చేసి మహిళలకు సాంప్రదాయ బహుమతులుగా సారీస్ అందజేశారు. కృషవేణి మహిళలందరికి గాజులు, పసుపు, కుంకుమలను అందజేయగా, ఆత్మీయ వాతావరణం నెలకొంది.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్నప్రసాద వితరణ



**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేటకు చెందిన వంగ హన్మంత్ రెడ్డి - శమంత దంపతులు, వంగ రాజ శేఖర్ రెడ్డి, వంగ బాల్ రెడ్డి- దివ్య దంపతులు, నాగిరెడ్డి సుధాకర్ రెడ్డి- సౌమ్య దంపతు లు, వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేపట్టారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## మోకిలలో పూజలు అందుకుంటున్న అమ్మవారు




**శంకర్ పల్లి సెప్టెంబర్ 23(జనంసాక్షి) :**శంకర్ మండలం మోకి ల గ్రామం లో దసరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజల అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంత రం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అమ్మవారి దీక్ష పొందిన భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



**మొయినాబాద్ సెప్టెంబర్ 23(జనంసాక్షి) :** జనం మెచ్చిన నేత జనం కోసం తపించే నేత ప్రజలు మెచ్చిన నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పట్నం మహేందర్ రెడ్డి జన్మ దినోత్సవం సందర్భంగా ఈ రోజు బంజారాహిల్స్ లోని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు దేవరంపల్లి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు చేవెళ్ళ నియోజక వర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , బ్లాక్ ప్రెసిడెంట్ లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడు కృషి

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నిజాంపేట్ సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుని మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, పలు సమస్యలతో పాటు మర్యాదపూ ర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించా రు. అనంతరం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు మాట్లాడుతూ సానుకూలంగా స్పందిం చి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం దుర్గాదేవి ఉత్సవాల భాగంగా నవరాత్రి వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆగం రాజు ముదిరాజ్ పాల్గొన్నారు.

## గుంతలను పూడ్చిన ఏఎంసి డైరెక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి

**శంకర్ పల్లి సెప్టెంబర్ 23(జనంసాక్షి):** శంకర్ పల్లి పట్టణంలోని సంగారెడ్డి రోడ్డు ఎస్బి సూపర్ మార్కెట్ ముందు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారుల చాలా కాలంగా ఇబ్బందులు పడుతుండటంతో చూడలేక మానవతా దృక్పథంతో ఏఎంసి డైరెక్టర్ ఏనుగు రవీందర్ రెడ్డి మరియు ఎస్బి సూపర్ మార్కెట్ యాజమాన్యం కలిసి గుంతలను పూడ్చి వాహనదారులకు విముక్తి కలిగించారు.ఈ సందర్భంగా ఆ రోడ్డు గుండ వెళ్లే వాహనదారులు..ఏఎంసీ డైరెక్టర్ ఏనుగు రవీందర్ తో పాటు ఎస్బి సూపర్ మార్కెట్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గుండె సంబంధిత వ్యాధులపై నిరంతరం అప్రమత్తత అవసరం

- ప్రముఖ గుండె వైద్య నిపుణుడు, టచ్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** భారత దేశంలో గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతు న్నాయని, గుండు సంబంధిత వ్యాధులపై నిరంతరం జాగ్రత్త వహించాలని ప్రముఖ గుండె వైద్య నిపుణుడు, టచ్ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ బి.రాజేష్ సూచించారు. ఈ మేరకు గుండె సంబంధిత వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అం శంపై ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లా డుతూ ముఖ్యంగా యువతలో గుండె వ్యాధుల సమస్య ఆందోళన కలిగించే స్థాయిలో ఉందన్నా రు. వైద్య చికిత్సలు అభివృద్ధి చెందినప్పటికీ, గుండెను రక్షించుకోవడం వంటగది నుంచే మొదలవు తుందని అన్నారు. రోజువారీగా మన ప్లేట్‌లో ఉండే పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, తక్కువ కొవ్వు ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు ఇవే గుండె ఆరోగ్యాన్ని కాపాడుతాయా లేదా నిశ్శ బ్ద ఒత్తిడిలో పెడతాయా అనే దానిని నిర్ణయిస్తా యన్నారు. మంచి ఆరోగ్యానికి జీవనశైలి మార్పులు అవసరమని చెప్పారు. 2025లో గుండె ఆరో గ్యానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన రెండు ప్రధాన ఆహార విధానాలు ఉన్నాయన్నారు. డైటరీ అప్రోచెస్ టు స్టాప్ హైపర్ టెన్షన్(డాష్) అనే విధానం పాటించాలన్నారు. డైట్, మెడిటరేనియన్ డైట్ రెండూ సంపూర్ణ ఆహారాలపై ఆధార పడి ఉ న్నప్పటికీ, దృష్టికోణంలో తేడాలు ఉన్నాయన్నారు. సోడియం (ఉప్పు) ని నియంత్రించడం, తక్కువ కొవ్వు పాలు, పప్పులు, సంపూర్ణ ధాన్యాలు వంటి ప్రోటీన్లను ఉపయోగించడం దీని ముఖ్య లక్షణాలు అని, మరొక వైపు మెడిటరేనియన్ డైట్‌లో ఆలివ్ నూనె, చేపలు, గింజలు, పండ్లు, కూరగాయలు ప్రాధాన్యం పొందుతాయని అన్నారు. దీనిలో కుటుంబంతో కలసి భోజనం చేయడం, శారీరక శ్రద్ధ, తగినంత నిద్ర వంటి జీవనశైలికి సంబంధిం చిన అంశాలు కూడా భాగం అని చెప్పారు. పోషణ అనేది కేవల ం కాలరీల గురించి కాదని, ఇది శరీరంలోని సంకేత మార్గాలు, ఇన్ఫ్లమేష న్ నియంత్రణ, దీర్ఘకాల అవయవ సంరక్షణ అవసరమన్నారు. ప్రణాళిక చేసిన ఆహారం కేవలం కొన్ని వారాల్లోనే రక్తపోటు తగ్గించగలదని, ఎల్.డీ. ఎల్ కొలెస్ట్రాల్ తగ్గిస్తుందన్నారు. మెదడు ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుందన్నారు. దక్షిణ భారత రోగులకు స్థానిక ఆహార పదార్థాలు మునగ ఆకులు, తాజా ఆహారం వీటిని డాష్ డైట్ మెడిటరేనియన్ డైట్ కలిపి తీసుకోవాలని సూచించారు.

# ఘనంగా పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తాండూరు సెప్టెంబర్ 23(జనంసాక్షి):** శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. మహేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు సందేశాన్ని పంపించారు. ఎల్బీనగర్, కూకట్పల్లి, చేవెళ్ల, తాండూర్ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు వేలమంది మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**చేవెళ్ల, సెప్టెంబరు 23 (జనంసాక్షి):** ప్రభుత్వ చీఫ్ విఫ్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహించారు. మంగళవారం నగరంలోని ఎమ్మెల్సీ నివాసంలో జరిగిన జన్మదిన వేడుకల్లో మహేందర్ రెడ్డి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్.రత్నం, చేవెళ్ల ఇన్చార్జి పామెన భీంభరత్, పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల్లోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున్న ఎమ్మెల్సీని కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మహేందర్ రెడ్డి భవిష్యత్లో మరెన్నో జన్మదిన వేడుకులను జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

**రాజేంద్రనగర్, సెప్టెంబర్23(జనంసాక్షి):** తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి జన్మదినం ఘనంగా జరిగింది. మంగళవారం ఆయన నివాసంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన్ను ఘనంగా సన్మానించారు. **మోమిన్ పేట సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ శాసనమండలి ప్రభుత్వ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ జిల్లా మోమిన్ పేట మండలానికి చెందిన సీనియర్ నాయకులు నవాబుపేట నరోత్తం రెడ్డి తన అనుచరులతో కలిసి నగరంలోని ఆయన నివాసానికి ర్యాలీగా తరలి వెళ్లి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు ఇలాంటి జన్మదినోత్సవాలు మరిన్ని పదవులు అనుభవిస్తూ మరెన్నో జరుపుకోవాలని నిరంతరం ప్రజాసేవకు పాటుపడాలని ఆయన అన్నారు పిలిస్తే పలికే అన్నగా డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి చిన్న కార్యకర్త పిలిచిన రాత్రి పగలు అనకుండా ఎప్పుడైనా అందుబాటులో ఉండే మహోన్నత వ్యక్తి మహేందర్ రెడ్డి అని ఆయన అన్నారు వికారాబాద్ జిల్లా అభివృద్ధి చెందింది అంటే డాక్టర్ పి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలోనే అభివృద్ధి సాధించగలిగామన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**తలకొండపల్లి సెప్టెంబర్ 23(జనంసాక్షి):** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన తడిసిన లక్ష్మారెడ్డి(44) ఆదివారం తన వ్యవసాయ క్షేత్రంలో ఆవుల మేత కోసం సోప్పును కటింగ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు తన కుడి చేయి మిషన్ లో పడి తెగిపడింది.మెరుగైన చికిత్స నిమిత్తం వెల్దం డ యేన్నం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి మంగళవారం యేన్నం ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రుడు తడిసిన లక్ష్మారెడ్డి,ని పరామర్శించారు.అనంతరం డాక్టర్ల తో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆయన కోరారు.వ్యవసాయం చేసుకొని జీవనం సాగిం చే లక్ష్మారెడ్డి,కి ఇలా జరగడం బాధాకరమని,ప్రభుత్వపరంగా తగిన సహాయాన్ని అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ్ యాదవ్,కాంగ్రెస్ యువ నాయకులు తడిసిన ప్రదీప్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బీసా శ్రీనివాస్ రెడ్డి,వెల్జాల్ ఉప సర్పంచ్ అజీజ్,ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తూ, ఒత్తిడిని తగ్గిస్తాయి

- మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్
- క్రికెట్ టౌర్నమెంటు పోటీలు ప్రారంభం



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** దసరా పండుగ సందర్భంగా దుద్యాల మండల కేంద్రంలో దసరా ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ పోటిలను మంగళవారం కొడంగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకారం వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తామని,ఒత్తిడి తగ్గిస్తాయని తెలిపారు. ఆటలో గెలుపు, ఓటములు సహజం అని క్రీడా స్ఫూర్తి కొనసా గించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న వివిధ గ్రామాల క్రీడాకారులు,వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మెరుగు వెంకటయ్య,దుద్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్,యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్గనైజర్లు నరేందర్ గౌడ్, సంతోష్,అనిల్ కుమార్, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శిబిరాలను స్వదినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 23(జనంసాక్షి):** వైద్య ఆరోగ్య శిబిరాలను స్వదినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తాండూరు పట్టణం మాతా శిశు ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కింద మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్ర మానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇందులో భాగంగా గర్భిణీలకు వైద్య పరీక్షలు, టీబీ, బీపీ, చెవి, ముక్కు, చర్మ, రొమ్ము, సికిల్ పరీక్షలతో పాటు కీశోర బాలికల కోసం ఏర్పాటు చేసిన వైద్య సేవల విభాగాలను పరిశీలిం చారు. అనంతరం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం బలంగా, ధృడంగా ఉంటాయని అన్నారు.ఆరోగ్య సమస్యల విషయంలో మహిళలు నిర్లక్ష్యం వహించరాదని అన్నారు. మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వడం లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తుందని అన్నారు. వచ్చేనెల 2వ తేది వరకు నిర్వహించే వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ డా.లలితాదేవి, డీసీహెచ్ఎస్ డా. ఆనంద్,



డిప్యూటీ డీఎంహెచ్ఎం డా.రవీందర్ యాదవ్, తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ధారాసింగ్, మాజీ కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్, నాయకులు అజయ్ ప్రసాద్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా.రాజు, ఎంసీహెచ్ ఆర్ఎంఓ డా.అనిల్ కుమార్, మున్సిపల్ కమీషనర్ యాదగిరి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# వినియోగదారుల పట్ల సహనంతో మెలగాలి

- కస్టమర్లు దైవంతో సమానం
- బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూమ్ ను ప్రారంభించిన తిరుపతిరెడ్డి.ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. శ్రీరామ్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 23(జనంసాక్షి):** వినియోగదారుల పట్ల సహనంతో మెలగాలని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇన్చార్జి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళ వారం తాండూర్ పట్టణం శివాజీ చౌక్ సమీపంలో సరళ శ్రీరాంరెడ్డి కాంప్లెక్స్‌లో బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం ఏర్పాటు చేశారు. బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి




సోదరుడు కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి తిరుపతి రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పట్టణ పారిశ్రామికవేత్త శ్రీరామ్ రెడ్డితో కలిసి బజాజ్ ఎలక్ట్రానిక్ షో రూమ్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహ కులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కొడంగల్ ఇన్చార్జి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. కస్టమర్లు దైవంతో సమానం అని షోరూమ్ నిర్వాహకులకు సూచించారు. ప్రారంభించిన షోరూందిన దిన అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, పార్టీల నాయకులు, బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం నిర్వాహకులు ఉన్నారు.

## శ్రీ గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారికి ఘనంగా పూజలు

- దుర్గామాత సేవలో తడిసిన ప్రదీప్ రెడ్డి

**తలకొండపల్లి సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** దసరా దేవిశరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో దుర్గామాతను ప్రతిష్టించారు.అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.మంగళవారం శ్రీ గాయత్రి దేవి మాతగా అమ్మవారిని అలంకరించి తడిసిన ప్రదీప్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దుర్గామాతను దర్శించుకు న్నారు.ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలతో వచ్చి ఆలయ ప్రాంగణంలో బతుకమ్మ పాటలతో ఆడారు.ఈ సందర్భంగా తడిసిన ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ..అమ్మవారి కృప కటాక్షాలతో గ్రామంలో పాడిపంటలు సుభిక్షంగా పండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు.ఈ పూజ కార్యక్రమంలో తడిసిన చంద్రశేఖర్ రెడ్డి,తేజ వర్ధన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శివప్రసాద్ రెడ్డి,నాని,ప్రవీణ్ రెడ్డి,చరణ్ రెడ్డి,శరత్ రెడ్డి,సప్పిడి నరేష్, మదనాచారి,టి.ఆదిత్య గౌడ్,సాయి రితీష్ రెడ్డి,భక్తులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్యమే సమాజ బలం

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి




**అల్వాల్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** ధన్వంతరి జయంతి సందర్భంగా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహి ంచిన ఆయుర్వేదిక్ దినోత్సవంలో భాగంగా మంగళవారం స్వస్థనారి–సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకా రం చుట్టారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఉచిత వైద్య పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు చేపట్టను న్నట్లు వైద్యులు తెలిపారు. ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొ రేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ “కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుంది. బీపీ, షుగర్, క్యాన్సర్ వంటి వ్యాధులను ముందుగానే గుర్తించేం దుకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, సకాలంలో తగిన చికిత్స అందిస్తారు” అని తెలిపారు. కార్యక్రమాన్ని డాక్టర్ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ అనఘ, డాక్టర్ అనూష, డాక్టర్ సూర్య, వైద్య సిబ్బంది, సామాజిక కార్యకర్తలు సురేందర్ రెడ్డి, వర్మ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు



**చేవెళ్ల, సెప్టెంబర్ 23(జనంసాక్షి):** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని రచ్చబండ వద్ద ఏర్పాటు చేసిన దుర్గామాతకు విగ్రహంకు నిత్యం ప్రత్యేక పూజలు చేస్తున్నారు. రెండవ రోజు గాయ త్రిదేవిగా ను అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. దుర్గమాతకు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిను న్నారు. చేవెళ్ల రచ్చబండ దుర్గామాత మండపం వద్ద సిల్వర్లైయిల్ పాఠశాల విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి అందరిని ఆలరించారు. పామెన గ్రామం మాజీ సర్పంచ్ దావల్గారి గోపాల్ రెడ్డి భక్తులందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని గుండాల, మల్కాపూర్, కందవాడ, పామెన, దామరిగిద్ద, కమ్మెట, ఆలూర్, తంగడ్పల్లి తదితర గ్రామాల్లో దుర్గామాతకు భక్తులు పూజలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తి మృతి

- ఎస్సై బాల వెంకట రమణ



**బొంరాస్ పేట,సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** హైదరా బాద్ బీజాపూర్ 163 ల్వ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. తేదీ 22.9.2025 నాడు జరిగిన రోడ్డు ప్రమాదంలో బొంరాస్ పేట్ మండల కేంద్రానికి చెందిన గునిగెరి వెంకటయ్య మృతి చెందిన ఘటన వివరాలను ఎసై బాల వెంకటరమణ తెలిపారు.మృతుడు వెంకటయ్య( 50) ,అదే గ్రామానికి చెందిన మొల్ల షఫీతో కలిసి తన ద్విచక్ర వాహనం TS 34E 6222 పై కోడంగల్ నుండి బొంరాస్ పేట్‌కు వస్తుండగా మార్గ మధ్యలో సాయంత్రం 4 గంటల సమయంలో నాగిరె డ్డిపల్లి గ్రామ సమీపంలో ఎన్ హెచ్ 163 రోడ్డు మీద తుంకిమెట్ల నుంచి కోడం గల్ వైపు వెళుతున్న మరో ద్విచక్రవాహనం AP 10AB 2604 గల దాని డ్రైవ ర్ అతివేగంగా అజాగ్రత్తగా యూ టర్న్ తీసుకొని మృతుడి బైకును ఢీ కొట్ట గా వెంటనే బైక్ పై నుంచి మృతుడు కింద పడి స్పృహ కోల్పోగా షఫీ కి రక్త గాయా లు అయినాయి .వీరిద్దరిని వెంటనే కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అక్కడ డ్యూటీ డాక్టర్ పరిశీలించి మృతుడు వెంకటయ్య చనిపో యినట్లు నిర్ధారించడం జరిగిందని,మృతుడి అన్న కొడుకు అయిన గుం డుగారి అశోక్ ఫిర్యాదు మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎసై తెలిపారు.

## పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు సెప్టెంబర్ 23(జనంసాక్షి):** పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమ ని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన తాండూరు నియోజకవర్గ పరిధిలోని బషీరాబాద్, యాలాల్, తాండూరు, పెద్దేముల్, కోట్పల్లి మండలాలకు, తాండూ రు పట్టణానికి చెందిన 157 మంది లబ్ధిదారులకు దాదాపు (అరవై లక్షల) విలువ గల సీఎంఆర్ ఎఫ్ చెక్కులను తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ ఆవరణలో స్థానిక నాయకులతో కలిసి చెక్కులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు.

## ఎర్ర మట్టి తరలింపును ఆపాలి

- ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతి

**బొంరాస్ పేట,సెప్టెంబర్ 23 (జనంసాక్షి):** మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఎర్ర మట్టిని అక్రమంగా తరలిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకో వాలని ప్రజా సంఘాల నాయకులు కొత్తూరు చంద్రయ్య, బుస్స చంద్రయ్య, ఎం.వెంకటయ్య తదితరులు తహసిల్దార్ పద్మావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్లను స్థానిక పోలీస్ స్టేషన్ కు అప్పగించగా వాటిని వదిలేయడం జరిగిందని, వెంటనే ఈ సంఘటనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఇంకా వసూళ్ల పర్వంలోనే..!?

### బదిలీ అయినా వెళ్లని ఏసీపీ ఇంజ శ్రీనివాస్ జూబ్లీహిల్స్ సర్కిల్-18లో ఇదో వింత




**ఖైరతాబాద్, సెప్టెంబర్ 23 (జనంసాక్షి) :** అవినీతి ఆరోపణలతో బదిలీ వేటుపడ్డ ఓ అధికారి ఇంకా తన సీటును వదలడం లేదు. ఇక్కడికి బదిలీ వచ్చిన అధికారి ఏసిపి రమేష్ కుమార్ తన బాధ్యతలు స్వీకరించినప్పటికీ.. అప్పటివరకు జూబ్లీహిల్స్ సర్కిల్‌లో పనిచేసిన ఇంజ శ్రీనివాస్ బేగంపేటకు వెళ్లకుండా ఉండడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇదే సర్కిల్‌లో పనిచేస్తున్న సెక్షన్ అధికారి సురేష్‌కు సర్కిల్ 17 ఇన్చార్జి ఏసిపిగా పదోన్నతి లభించినా వెళ్లకపోవడంతో టౌన్ ప్లానింగ్ సెక్షన్‌లో గుసగుసలు మొదలయ్యాయి. గతంలో వీరు అక్రమ నిర్మాణదారులకు బహటంగానే మద్దతు ఇచ్చిన సంగతి పలు మీడియాల్లో సైతం ప్రచురితమయ్యాయి. ఈ ఆరోపణలతోనే బదిలీ ఉత్తర్వులు వెలువడ్డా నిన్నటివరకు రిలీవ్ కాకపోవడం వెనుక లావాదేవీలు కారణమని టౌన్ ప్లానింగ్‌లోని కిందిస్థాయి సిబ్బంది బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. అవినీతి అధికారులు వెళ్లకపోవడంపై ఉన్నతాధికారులు సైతం విస్మయం చెందుతున్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** బతుకమ్మ సంబరాల్లో భాగంగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునిత గోపీనాథ్, కుమార్తె అక్షరతో కలిసి సోమవారం రాత్రి యూసఫ్‌గూడ డివిజన్ లక్ష్మీ నరసింహనగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణం శ్రీ శ్రీ మహంకాళి దేవాలయ ఆవరణలో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కైంకర్యాలు నిర్వహించారు. మాగంటి అక్షర మహిళలు, యువతులతో కలిసి ఆటపాటలతో నృత్యాలు చేస్తూ, సందడి చేసారు. మాగంటి సునీత గోపీనాథ్ క్లాప్స్ కొడుతూ అందరిని ఉత్సాహపరిచారు. వారు మాట్లాడుతూ... ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. ఇది తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఒక





ముఖ్యమైన పండుగన్నారు. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి ఈ పండుగలో పాల్గొంటారన్నారు. సంస్కృతి, శాస్త్రీయత, ఆరోగ్యం, ఆనందం కలబోతగా బతుకమ్మను మహిళలు సంప్రదాయ పద్ధతిలో జరుపు కుంటారన్నారు. ఆశ్వీయుజ మాసం అమావాస్య రోజున బతుకమ్మ పండుగ ప్రారంభమవు తుందన్నారు. ఆ రోజును పెత్తరామాస, పెద్దల అమావాస్య, మహాలయ అమావాస్య అని కూడా పిలుస్తారన్నారు. బంధుమిత్రులను కలుసుకోవడమే కాకుండా, కష్టసుఖాలూ పంచుకునే వేదిక బతుకమ్మ. ఎక్కడెక్కడో దేశవిదేశాల్లో ఉన్న ఆడపడుచులు బతుకమ్మ పండుగ సందర్భంగా పుట్టింటికి



చేరుకుంటారన్నారు. అందుకే ఈ రోజుల్లో ఎక్కడ చూసినా తెలంగాణ ఆడబిడ్డలందరి ముఖాల్లో నూతన కాంతులు కనిపిస్తాయన్నారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే పూలపండుగ ప్రతీ ఒక్కరి జీవితాల్లో సంతోషాలు విరబూయాలని ఆకాంక్షించారు.



### గోపన్న అంటేనే అభిమానానికి

# నిలువెత్తు నిదర్శనం

### మోకాళ్లపై తిరుపతి కొండ మెట్లకు ఎక్కిన అభిమాని

**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** అభిమానం అంటే ఎలా ఉంటుందో మరోసారి ఓ అభిమాని నిరూపించారు. స్వర్గీయ మాగంటి గోపీనాథ్‌పై నియోజకవర్గవ్యాప్తంగా ఏ ఇంటిలో చూసినా, ఏ మనిషిని కదిలించినా అభిమానం పొంగిపొర్లుతుంది. ఎవరిని మాగంటి గోపన్న గురించి అడిగినా ఒకటే మాట అతను నాకు తండ్రితో సమానం అని ఒకరు, మా అన్నయ్య అంటూ మరొకరు, నా తమ్ముడు అంటూ మరొకరు, నా పెద్ద దిక్కు అంటూ ఇంకొకరు, ఇలా ఏదో ఒకరు తమ ఆప్యాయతని వారితో తమకు ఉన్న అనుబంధాన్ని పంచుకునే వారే తప్ప గోపన్న వల్ల ఇబ్బంది పడ్డాము అన్న ఏ ఒక్కరూ నియోజకవర్గంలో లేరు. ఎందుకంటే అజాతశత్రువుగా పేరు పొందిన గోపన్న అందరివాడు కాబట్టి. బోరబండ డివిజన్, రాజునగర్‌కు చెందిన కోమాతుల నాగరాజు మాగంటి గోపన్నపై ఉన్న అభిమానంతో మాగంటి సునీత గోపీనాథ్ విజయమే లక్ష్యంగా 3550 తిరుపతి కొండ మెట్లను మోకాళ్లపై ఎక్కి తన అభిమానాన్ని చాటుకున్నారు.

నాగరాజు తిరిగి వచ్చి విజయం మీదేనమ్మ అంటూ వెంకన్న ప్రసాదాన్ని వారికి అందించారు. గోపన్నతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని ఎంతో సంతోషించారు. గోపన్నకు నియోజకవర్గంలో ఎంత పేరు ప్రఖ్యాతులు ఉన్నాయో, అభిమానులు ఉన్నారో ఈ చిన్న సంఘటన అద్దం పడుతుంది.

# జూబ్లీహిల్స్‌లో ఎగరాలి గులాబీ జెండా

### కలసికట్టుగా పనిచేద్దాం.. విజయాన్ని సాధిద్దాం

### శ్రీనగర్ డివిజన్ ఇంచార్జ్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ రమణ



**ఖైరతాబాద్ (జనంసాక్షి) :** అందరం కలసికట్టుగా పనిచేసి త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయాన్ని సాధిద్దామణి శ్రీనగర్ డివిజన్ ఇంచార్జులు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ రమణ అన్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, హైదరాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, కీర్తిశేషులు మాగంటి గోపీనాథ్ సతీమణి మాగంటి సునీత గోపీనాథ్ ప్రత్యక్ష పర్యవేక్షణలో మంగళవారం యూసఫ్‌గూడలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీనగర్ కాలనీ డివిజన్ స్థాయి సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బూత్ స్థాయి ఇంచార్జిలకు దిశా నిర్దేశం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని, మీలో ఒకరిగా మీతో పాటు నడుస్తూ మాగంటి



గోపీనాథ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లి మాగంటి సునీతమ్మ విజయమే లక్ష్యంగా కలిసికట్టుగా ముందుకు సాగుదామని సూచించారు. బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జూబ్లీహిల్స్ ఎన్నికను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ స్థాయి ముఖ్య నాయకులు, బూత్ స్థాయి నాయకులు, ఇంచార్జిలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.